నేటి దినపత్రిక
# సూర్య
తూర్పు గోదావరి
మంగళవారం, 10 ఏప్రిల్ 2018 8పేజీలు

## జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి విసిగా ప్రొఫెసర్ ఎస్. రామకృష్ణారావు



కాకినాడ, మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతిగా మచిలీపట్నం లోని కృష్ణా యూనివర్శిటీ ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు గారు నియమితులయ్యారు. ప్రస్తుత ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్.కుమార్ గారి పదవీ కాలం సోమవారంతో ముగియడంతో ఇన్‌ఛార్జి ఉపకులపతిగా ప్రొ.ఎస్. రామకృష్ణారావు గారిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఆయన ఇన్‌ఛార్జి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌ఛార్జి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.ఎస్.రామ కృష్ణారావు గారిని విశ్వవిద్యాలయాల అధికారులు, టీచింగ్ & నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు కలిసి తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రొ.ఎస్.రామకృష్ణారావు గారు మాట్లాడుతూ

మిగతా2లో

## జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి విసిగా ప్రొఫెసర్ ఎస్. రామకృష్ణారావు

మొదటిపేజి తరువాయి

యూనివర్శిటీ అధికారులు, సిబ్బంది సహాయ సహకారాలతో జెఎన్‌టియుకె అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం, ఓఎస్‌డి ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.వివి.సుబ్బారావు, డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.